17

# "ఒక గడియ వచ్చుచున్నది"

## (యోహాను 16)

*"ఈ సంగతులు గూఢార్థముగా మీతో చెప్పితిని; అయితే నేనిక యెన్నడును గూఢార్థముగా మీతో మాట లాడక తండ్రిని గూర్చి మీకు స్పష్టముగా తెలియజెప్పు గడియ వచ్చుచున్నది. ఆ దినమందు మీరు నా పేరట అడుగుదురుగాని మీ విషయమై నేను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుటలేదు. మీరు నన్ను ప్రేమించి, నేను దేవునియొద్దనుండి బయలుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక తండ్రి తానే మిమ్మును ప్రేమించుచున్నాడు. నేను తండ్రియొద్దనుండి బయలుదేరి లోకమునకు వచ్చియున్నాను; మరియు లోకమును విడిచి తండ్రియొద్దకు వెళ్ళుచున్నానని వారితో చెప్పెను" (25-28 వచనాలు).*

వివిధ సందర్భములలో, యేసు తన పరిచర్య కాలమును సూచించుటకు ఉపమానపరముగా "గడియ" అని పిలిచాడు. ఆయన ఆ సమయమును దేవత్వమును తెలియజేయుటకు ఆయన ఉపయోగించాడు. గలలియలోని కనాలో వివాహ ఉత్సవం దగ్గర, ఆయన తన తల్లితో యిలా చెప్పాడు, "అమ్మా, నాతో నీకేమి (పని)? నా *సమయమింకను* రాలేదనెను" (యోహను 2:4; నొక్కి చెప్పింది నాది). ఆయన అదే పదమును ఆసన్నమైన స్థానికేతరమైన తండ్రి ఆరాధనను సూచించుటకు ఉపయోగించాడు. ఆయన యిలా చెప్పాడు, "అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు *కాలము* వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చియున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు" (యోహాను 4:23; నొక్కి చెప్పింది నాది). ఆయన తన సిలువ మరణమునకు సంబంధించి ఉపయోగించాడని కూడ మనము చూస్తాము. లాజరు సమాధియొద్ద ఆయన యిలా చెప్పాడు, "ఇప్పుడు నా ప్రాణము కలవరపడుచున్నది; నేనేమందును? - తండ్రీ, యీ గడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము అయినను ఇందుకోసమే నేను ఈ *గడియకు* వచ్చితిని" (యోహాను 12:27; నొక్కి చెప్పింది నాది).

గురువారము రాత్రి పొద్దుపోయినప్పుడు, ఆయనను బంధించువారు దగ్గరకు వచ్చినప్పుడు, యేసు అపొస్తలులవైపు చూచి మరియు అద్భుతమైన గడియ సమీపించుచున్నదని వారితో చెప్పెను. దుఃఖము మరియు కలవరము తరువాత సిలువ వేయుటను చుట్టుముట్టుట, ఒక ప్రత్యేక గడియ మహిమగల గడియ వస్తుంది. అర్థవంతమైన స్వరముతో అభయముతో, యేసు యిలా చెప్పాడు, "... ఒక గడియ వచ్చుచున్నది" (16:25). ఆయన భవిష్యత్‌ను ముందుగా చెప్పుట అంచనా అల్పమైన ఒక క్షణము కనబడి వెంటనే వెళ్ళిపోయే దానికి సంబంధించినది కాదు. అది చాలాదూరము చేరే కాలమును కౌగలించినది, నెరవేర్చు సమయము మరియు పూర్తిచేయునది, క్రైస్తవ యుగము ఆరాంభదశ. అలాంటి అభయము అపొస్తలులను బలపరచే మరియు ఆదరణ కలుగజేసే వార్త. ఆయన ఆగమనమునకు వారిని సిద్ధపరచుచున్నప్పుడు యేసు ఆయన అపొస్తలులు చేసిన సంభాషణలు వారితో ఉండెను.

ఆయన సూచించిన ఈ గడియను గురించి లోతుగా ఆలోచించుదాము. ఈ గడియ

యొక్క అర్థపు సంపూర్ణతకు అపొస్తలులు చేయవలసియున్నట్లుగా, దానిని కౌగలించుటకు మనము ప్రయత్నించాలి.

**అవగాహన గడియ**

*అది, మొదటిగా, స్పష్టమైన అవగాహన గడియ.* యేసు వారికి యిలా చెప్పాడు, "ఈ సంగతులు గూఢార్థముగా మీతో చెప్పితిని; ... తండ్రిని గూర్చి మీకు స్పష్టముగా తెలియ చెప్పుదును" (16:25).

యేసుకు సంభవింపనైయున్న తండ్రి చిత్తమునంతయు క్రమముగా తెలియజేయుచుండెను. సమయము త్వరగా సమీపించుచుండెను. ఏమైనప్పటికీ, దేవుని ప్రణాళికకు సంబంధించిన పూర్తి అవగాహనలో అపొస్తలులు మరియు నూతన నిబంధన క్రైస్తవ యుగపు జనులు ప్రవేశించాలని క్రమముగా తెలియజేయుచుండెను. ప్రభువు ముందుగా ఉపమాన భాషలో వారితో మాట్లాడాడు; ద్రాక్షాతీగ ఉపమానము (15:1–8) మరియు ప్రసవవేదనపడు స్త్రీకి సంబంధించిన ఉదాహరణను ఉపయోగించాడు (16:20–22). తదుపరి జ్ఞానము పొందువరకు యేసు శ్రోతలకు సత్యము వారి మనస్సులలో పట్టుకొనుటకు ఈ అలంకారములు సరిపోయి ఉంటాయి. ఆయన పరిచర్య విస్తృతమైన ఉపమానమును ఉపమానాలంకారములు మరియు రూపాలంకారములు ఉండియున్నవి. ఏదిఏమైనప్పటికీ సమయము సమీపించుచుండినప్పుడు ఈ రకమైన భాష అవసరమైయుండదు.

అపొస్తలులు, పరిశుద్ధాత్మవలన అధికారము పొందినవారై, దేవుని ప్రణాళికయొక్క సంపూర్ణ జ్ఞానము పొందినవారైయుండాలి. వారు బోధించుచు, వ్రాస్తూ దేవుడు వారికి జ్ఞానమును తెలియజేసిన తన ప్రణాళికా జ్ఞానమును ఆయనయందు విశ్వాసముంచాలని కోరేవారికి పంచవలసినవారై యున్నారు. సంపూర్ణ అవగాహన దినపు అరుణోదయమగు చుండెను, క్రైస్తవ యుగము ఆరంభమాయెను. విశ్వాసులు సత్యమును తెలుసుకుంటారు, అందువలన గతంలో వారికిగల అజ్ఞానమునుండి, విభ్రాంతినుండి మరియు అపార్థమునుండి సత్యము వారిని విడిపించగలదు.

**సౌలభ్యం కలిగించిన గడియ**

*రెండవది, తండ్రి యొద్ద ప్రత్యక్ష ప్రవేశం సాధ్యపరచు గడియ రాబోతుంది.* యేసు యిలా చెప్పాడు,

> ఆ దినమందు మీరు నా పేరట అడుగుదురుగాని మీ విషయమై నేను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుటలేదు. మీరు నన్ను ప్రేమించి, నేను దేవునియొద్దనుండి బయలుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక తండ్రి తానే మిమ్మును ప్రేమించుచున్నాడు (16:26, 27).

ఇంతకు మునుపు పదనొకొండు మంది సంభాషణలో, తన నామమున తండ్రిని అడిగితే ఆయన వారి విన్నపములను అంగీకరిస్తాడని వారికి వాగ్దానము చేసియున్నాడు (16:23, 24). ఇప్పుడు, ఎలాగైనా తండ్రితో వారి ఐక్యత మరియు ఏకత్వమును ఆయన సూచించుచుండెను. వారు కుమారునితో మాట్లాడియుండినను వారు తండ్రికి ప్రార్థన చేయవలసినవారై యుండిరి. యేసు లోకము పుట్టకమునుపు తండ్రి యొద్ద ఉండియున్నాడు; ఇప్పుడు తిరిగి

తన తండ్రియొద్దకు వెళ్ళుచుండెను. ఈ బాంధవ్యములో, యేసు మరియు తన తండ్రి ఒకటై పనిచేయాలి మరియు అపొస్తులుల యెడల ఒకటై ప్రతిస్పందించాలి. ఎందుకనగా యేసు తన తండ్రియొద్దనుండి వచ్చియుండెనని వారి విశ్వాసము.

అపొస్తులులు మరియు విశ్వాసులందరు తండ్రి యొద్దకు మరియు కుమారుని యొద్దకు చేరగలిగియున్నారు. పౌలు, యెషయా 57:19లో యిలా వ్రాశాడు,

> మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము (ఎఫెసీయులకు 2:17, 18).

యేసు అపొస్తులులకు చెప్పినదేమనగా, ప్రార్థించుటకు మనకు అత్యున్నతమైన ఆహ్వానమును ఇచ్చాడు. అపొస్తులులు యేసు ద్వారా తండ్రిని ప్రార్థించవలసియుండెను, వారు తండ్రి ప్రక్కన కూర్చుంటారు. యేసు తండ్రితో ఉన్నవాడు గనుక, ఆయనకు అపొస్తులులు తెలుసు మరియు వారిని ప్రేమించాడు గనుక, తండ్రికూడ వారిని తెలుసుకొని మరియు వారిని ప్రేమిస్తాడు. తండ్రియొద్దనుండి వచ్చినవాడని వారు విశ్వసించి విధేయులయ్యారు గనుక తండ్రి సమ్మతించి మరియు వారిని దీవించును.

## విశ్వాసపు గడియ

*మూడవది, అది అధికారపు విశ్వాసపు గడియయై ఉంటుంది.* ఆయన మాటలను తలంచుదాము:

> ఆ దినమందు మీరు నా పేరట అడుగుదురుగాని మీ విషయమై నేను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుటలేదు. మీరు నన్ను ప్రేమించి, నేను దేవునియొద్దనుండి బయలుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక తండ్రి తానే మిమ్మును ప్రేమించుచున్నాడు. నేను తండ్రియొద్దనుండి బయలుదేరి లోకమునకు వచ్చియున్నాను; మరియు లోకమును విడిచి తండ్రియొద్దకు వెళ్ళుచున్నానని వారితో చెప్పెను (16:26-28).

యేసు దేవత్వమునందు అపొస్తులులు బలమైన, స్థిరమైన విశ్వాసమును అభివృద్ధి చేసికొని యుండిరి. ఎలాంటి అనుమానము ఈ గడియకు ముందుగా యేసు "తండ్రి యొద్దనుండి వచ్చినవాడని" నమ్మకము పెంచుకొనియుండిరి.

ఆయన పునరుత్థానము తరువాత ఆయన మృతులలోనుండి నిజముగా లేచాడని ఆమోఘమైన విధముగా యేసు వారికి ప్రదర్శిస్తాడు (అపొస్తులుల కార్యములు 1:2, 3). తరువాత అపొస్తులులు యేసు మృతులలోనుండి లేచెనని యెరూషలేములో, యూదయ మరియు సమరయాలో మరియు భూదిగంతములవరకు వారు సాక్షులవ్వవలసియుండెను (అపొస్తులుల కార్యములు 1:8). క్రైస్తవ యుగపు ప్రారంభము సంపూర్ణ విశ్వాసపు కాలము అవుతుంది.

యేసు యొక్క మరణము మరియు పునరుత్థానము అపొస్తులుల మరియు ఇతర ప్రేరేపించబడిన మనుష్యుల పనులలో మనకు దేవుడు పూర్తి సాక్ష్యమును తెలియజేశాడు. తన కుమారుడైన యేసునందు విశ్వాసము కల్గించుటకు దేవుడు సమస్త ప్రణాళికను చేశాడు. విశ్వాసముంచాలని అనుకున్నవారు విశ్వాసముంచగలరు.

## ముగింపు

ఆ రాత్రి మేడగదిలో, తన అపొస్తులులను మరణమునకు, తిరస్కారమునకు మరియు చెడు ఛాయల ఆవల చూచుటకు యేసు వారిని కోరుచుండెను, మరియు సమీపించుచున్న దివ్యమైన దినమును చూడాలని కోరాడు. సమీపించు గడియ అవగాహనతో కూడినది, తండ్రి యొద్దకు మార్గం. ఆ గడియ వచ్చినప్పుడు, అపొస్తులులను చుట్టుముట్టిన కష్టాలనుండి దాని దీవెనలు వారిని నిలబెడతాయి. వారు ఈ గడియ ప్రారంభంలో నివసించారు మరియు దానిని ఏర్పరచుటకు సహాయపడ్డారు. జీవితపు ఆ గడియ జరుగుచున్నప్పుడు మనము ఆధిక్యత గలవారమై ఉంటాము. అనుమానం లేకుండ జనులందరికంటె అత్యధికముగా జీవించబడినవారము, దానికొరకు మనము ఈ గడియ సంపూర్ణతలో ఆనందించుటకు దేవునివలన అనుమతించబడినవారము.

---

*“అప్పుడు వారిని పిలిపించి – మీరు యేసు నామమునుబట్టి యెంతమాత్రమును మాటలాడకూడదు, బోధింపకూడదని వారికాజ్ఞాపించిరి. అందుకు పేతురును యోహానును వారిని చూచి – దేవుని మాట వినుట కంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి; మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి” (అపొస్తులుల కార్యములు 4:18–20).*